అక్షర దర్బార్

వెల ₹5

www.aksharadarbar.com

voice of the people

బుధవారం 29, జనవరి 2025 | సంపుటి :02 | సంచిక :302 | పేజీలు :06


# దందాలో పోటీ!

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కొందరు రైస్ మిల్లర్లు
- అక్రమంగా సంపాదించడమే లక్ష్యంగా ముందుకు
- సర్కార్ ఇచ్చిన ధాన్యాన్ని అమ్ముతూ పీడీఎస్ రైస్ రీసైక్లింగ్
- సహచరుల రైస్ మిల్లుల పేర సీఎంఆర్ కింద రీసైక్లింగ్ రైస్ డెలివరీ
- అడ్డుకోవాల్సిన అధికారుల తీరుపై అనుమానాల వెల్లువ

06

రైస్ మిల్లర్లు కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తమ దారి రహదారి అనే రీతిలో అక్రమాలతో సాధ్యమైనంత సంపాదించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం ప్రభుత్వం తమకు కేటాయిస్తున్న ధాన్యాన్ని మార్కెట్ లో అమ్మి సమకూరుతున్న డబ్బును వ్యాపారంలో పెట్టుబడిగా పెడుతుండటమే కాకుండా పీడీఎస్ రైస్ ను కొనుగోలు చేసి సహచరుల రైస్ మిల్లుల పేర సీఎంఆర్ డెలివరీ చేస్తున్నట్లు తెలిసింది. అంతేకాదు కొన్ని రైస్ మిల్లుల యజమానులు సర్కార్ తమకు ఇచ్చిన ధాన్యాన్ని విక్రయించి పీడీఎస్ రైస్ ను రీసైక్లింగ్ చేస్తూ సీఎంఆర్ కింద ప్రభుత్వానికి డెలివరీ చేయడంలో పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ముందస్తు అవగాహనతో సివిల్ సప్లై గోదాము వద్ద రీసైక్లింగ్ రైస్ సీఎంఆర్ కింద పాస్ అవుతున్నట్లు సమాచారం. అయితే ఈ అక్రమాలను అడ్డుకోవాల్సిన ప్రభుత్వ అధికారుల తీరు ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశమైంది.

– అక్షరదర్బార్, భూపాలపల్లి



## బిర్యానీ సెంటర్ మాటున
# ఉగ్రవాదం !

- నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ టెర్రరిస్టులతో లింకులు !
- శ్రీలంకకు వెళ్తుండగా చెన్నై ఎయిర్ పోర్టులో అరెస్ట్
- నిందితుడు జక్రియాను విచారిస్తున్న పోలీసులు
- వరంగల్‌లో కలకలం

05



# ఇష్టారాజ్యం
## అక్రమాల్లో ఆరితేరిన ములుగు డీసీవో

ములుగు జిల్లా సహకారశాఖ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది. డీసీవో సర్దార్ సింగ్‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక సొసైటీల ఏర్పాటు విషయంలో పెసా, సహకార చట్టాలను సైతం తుంగలో తొక్కి అక్రమాలకు తెరలేపినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ క్వారీలను అరికట్టాల్సిన అధికారే కంచె చేను మేసిన చందంగా కాసులకు కక్కుర్తిపడి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక సొసైటీలను ఏర్పాటు చేస్తుండంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చట్ట ప్రకారం ఒక గ్రామంలో ఒక సంఘాన్ని మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉన్ప్పట◌ికీ డబ్బుకు ఆశపడి ఒకే గ్రామంలో రెండు, మూడు సంఘాలు రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ఒక్క సొసైటీ రిజిస్ట్రేషన్‌కు రూ.లక్షల్లో ముడుపులు తీసుకుంటూ కోట్లకు పడగలెత్తినట్లు ప్రచారం జరుగుతోంది. ఉన్నతాధిక◌ా రుల అండతో గత నాలుగేండ్లుగా ఇక్కడే తిష్‌వేస◌ిన డీసీవో.. ఇసుక కాంట్రాక్టర్లతో చేతులు కలిపి అమాయక ఆదివాసీలను దోపిడీ చేస్తుండటం గమనార్హం.


- అక్షరదర్బార్, ములుగు

- సర్దార్ సింగ్‌పై అవినీతి ఆరోపణలు
- నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు
- సొసైటీల ఏర్పాటులో రూల్స్ బ్రేక్
- ఉన్నతాధికారుల అండతో నాలుగేండ్లు ఇక్కడే తిష్ట !

02



## లంచగొండి
# పోలీస్



- లంచావతారులుగా మారిన కొందరు అధికారులు
- విచ్చలవిడిగా వసూళ్లు.. ఇవ్వకపోతే బెదిరింపులు
- అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆగడాలు
- ఏసీబీకి పట్టుబడుతున్నా మారని తీరు
- ఈనెల 6న తొర్రూరు సీఐ జగదీష్..
- నిన్న సూర్యాపేట జిల్లాలో ఎస్సై, కానిస్టేబుల్ ట్రాప్
- తాజాగా పట్టుబడిన లింగంపేట సబ్ ఇన్‌స్పెక్టర్

05

# అక్రమ రిజిస్ట్రేషన్

- ఫేక్ డాక్యుమెంట్లతో మాయాజాలం
- కేటుగాళ్లకు ఉన్నతాధికారుల సహకారం
- సర్వే నంబర్ లేకుండా ఆర్డీవో ఆర్డర్..
- ఆక్రమించిన స్థలంలో దర్జాగా నిర్మాణాలు

03




- హసన్‌పర్తి మండలం చింతగట్టులో భూమాయ
- అక్షర దర్బార్ చేతికి చిట్టా..
- సర్వేనంబర్ 64\ఏలో అసలేం జరిగింది ?
- మరిన్ని వివరాలు రేపటి సంచికలో..

గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ భూములకు రక్షణ కరువైంది. అక్రమార్కుల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండాపోతోంది. అధికారుల సహకారం తోడవడంతో కేటుగాళ్లు చెలరేగిపోతున్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించడమేగాక బరితెగించి యజమానులను బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఓనర్లకు తెలియకుండానే సంతకాలు ఫోర్జరీ చేస్తూ విలువైన భూములను ఆక్రమించ◌ుకుంటున్నారు. ఇలాంటి ఘటనే హసన్‌పర్తి మండలం చింతగట్టులో వెలుగులోకి వచ్చింది. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రాంతంలో 269 గజాల విలువైన స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వైనం బయటపడింది. సర్వేనంబర్ 64\ఏలో అసలేం జరిగింది ? 1994కు 2007కు ఉన్న లింక్ ఏంటి ? ఆక్మించ◌ిన స్థలంలో దర్జాగా అక్రమ నిర్మాణాలు ఎలా వెలిశాయి ? ఈ దందాలో సూత్రదారులు, పాత్రదారులు ఎవరు ? ఆర్డీవో నుంచి సబ్ రిజిస్ట్రార్ వరకు ఆఫీసర్ల సహకారం ఎలా అందింది ? మరిన్ని వివరాలు రేపటి సంచికలో.. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

బుధవారం
29.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# ఇష్టారాజ్యం..!

- అక్రమాల్లో ఆరితేరిన ములుగు డీసీవో
- సర్దార్ సింగ్‌పై అవినీతి ఆరోపణలు
- నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు
- సొసైటీ ఏర్పాటులో నిబంధనలకు పాతర
- ఉన్నతాధికారుల అండతో నాలుగేండ్లు ఇక్కడే తిష్ట !



అక్షరదర్బార్, ములుగు : ములుగు జిల్లా సహకారశాఖ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది. డీసీవో సర్దార్ సింగ్‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక సొసైటీల ఏర్పాటు విషయంలో పెసా, సహకార చట్టాలను సైతం తుంగలో తొక్కి అక్రమాలకు తెరలేపినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ క్వారీలను అరికట్టాల్సిన అధికారే కంచె చేను మేసిన చందంగా కాసులకు కక్కుర్తిపడి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక సొసైటీలను ఏర్పాటు చేస్తుండంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. చట్ట ప్రకారం ఒక గ్రామంలో ఒక సంఘాన్ని మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉన్నప్పటికీ డబ్బుకు ఆశపడి ఒకే గ్రామంలో రెండు, మూడు సంఘాలు రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ఒక్క సొసైటీ రిజిస్ట్రేషన్‌కు రూ. లక్షల్లో ముడుపులు తీసుకుంటూ కోట్లకు పడగలెత్తినట్లు ప్రచారం జరుగుతోంది. ఉన్నతాధికారుల అండతో గత నాలుగేండ్లుగా ఇక్కడే తిష్టవేసిన డీసీవో.. ఇసుక కాంట్రాక్టర్లతో చేతులు కలిపి అమాయక ఆదివాసీలను దోపిడీ చేస్తుండటం గమనార్హం.

**చర్యలు శూన్యం..**

ఇసుక సంఘాలు ఆడిట్ చేయించిన బిల్లులపై, తీర్మానం కాపీలపై సంతకం పెట్టడానికి, బైలాలు మార్చడానికి, చట్టబద్ధమైన కమిటీ అని సర్టిఫికెట్ ఇవ్వడానికి ప్రతిదానికి ఒక రేట్ ఫిక్స్ చేసి ముడుపులు చెల్లించాలని డీసీవో డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ములుగు జిల్లా సహకారశాఖ అధికారి అక్రమాలకు తెర లేవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. డీసీవో అక్రమాలపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొడ్డిపెల్లి రఘుపతి ములుగు జిల్లా కలెక్టర్‌తో పాటు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. అడవి రంగాపూర్ గ్రామానికి చెందిన గుమ్మడి కిరణ్ సహకార శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసి ఫిర్యాదు చేయడం కలకలంరేపుతోంది. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు డీసీవోపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతుంటం అనుమానాలకు తావిస్తోంది. పెసా చట్టాన్ని తుంగలో తొక్కి, గిరిజనులకు ప్రభుత్వం కల్పించిన హక్కులను కాలరాస్తున్న డీసీవోపై ఇప్పటికైనా విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘాలు కోరుతున్నాయి. సర్దార్ సింగ్‌పై సమగ్ర విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన ఆయన్ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## దొడ్డి కొమరయ్య సినిమా పోస్టర్ ఆవిష్కరణ

అక్షర దర్బార్, మహబూబాబాద్ టౌన్ : పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద బుధవారం దొడ్డి కొమురయ్య సినిమా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొద్దుపల్లి ఉపేంద్రం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం నేపథ్యంలో చిత్రీకరించిన సినిమా పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏబీవీపీ స్వేఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు తోట లాలయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీధర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

## చిన్న కాళేశ్వరం సర్వే పనుల పరిశీలన

అక్షర దర్బార్, కాటారం: మహాదేవ పూర్ మండలం బొమ్మాపూర్, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో జరుగుతున్న చిన్న కాళేశ్వరం కాలువకు సంబంధించిన సర్వే పనులను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారుల సమన్వయంతో త్వరితగతిన సర్వే పూర్తిచేసి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట మహాదేవపూర్ తహశీల్దార్ ప్రహ్లాద్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి రాములు, అధికారులు పాల్గొన్నారు.

## బావిలో దూకి మహిళ ఆత్మహత్యాయత్నం

చెన్నారావు పేట, అక్షర దర్బార్ : భూతగాదా విషయంలో మహిళ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన చెన్నారావుపేట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. చెన్నారావుపేట గ్రామంలోని ఈర్య తండాకు చెందిన అజ్మీర రాందాస్, అజ్మీర రవి అన్నదమ్ములు. గత కొద్ది రోజులుగా భూమి పంపకాల విషయంలో ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం చెన్నారావుపేట గ్రామ శివారులో పాత పోచమ్మ గుడి సమీపంలో అజ్మీర రవి భూమి దున్నుతుండగా అజ్మీరా రాందాస్ భార్య మంగమ్మ అడ్డుకుంది. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా, మంగమ్మ పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో దూకింది. స్థానికులు గమనించి బావిలో దూకి ఆమెను రక్షించారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలిని ఆస్పత్రికి తరలించారు.

## టాటా ఏస్, బైక్ ఢీ

**ఒకరికి తీవ్ర గాయాలు**



అక్షర దర్బార్, రేగొండ: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. రేగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో రేగొండ–చిట్యాల రోడ్డులో గడిపల్లి గ్రామానికి చెందిన పత్తి కృష్ణారెడ్డి తన వ్యక్తిగత పని ముగించుకొని బైక్ పై వస్తుండగా చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన కొల రాము టాటా ఏస్ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడిని బ్లూ కోర్ట్స్ కానిస్టేబుల్ నరేష్ ,అరుణ్ కుమార్ 108 అంబులెన్స్ ద్వారా పరకాల సివిల్ ఆసుపత్రికి తరలించారు. బ్లూ కోర్ట్స్ సిబ్బందిని రేగొండ ఎస్సై సందీప్ కుమార్ అభినందించారు.

## నర్సరీలలో స్థానిక విత్తనాలు నాటాలి

**ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు..**

అక్షర, దర్బార్, పరకాల : పరకాల మండల పరిధిలోని పైడిపల్లి, నాగారం, లక్ష్మీపురం, వెంకటాపురం , హైబోత్ పల్లి గ్రామాలలో ఏపీఓ ఇందిరతో కలిసి పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు నర్సరీలు, అంగన్వాడీ సెంటర్లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలలో ఇప్పటి వరకు మొలకెత్తకుండా ఖాళీగా ఉన్న బ్యాగులలో స్థానిక విత్తనాలు, పూలు కూరగాయల విత్తనాలు నాటాలని ఆదేశించారు. వారితోపాటు పంచాయతీ కార్యదర్శులు దినేష్, రిజ్వానా, ఫీల్డ్ అసిస్టెంట్లు కోమల, చిరంజీవి, బాబు సీనియర్ మేట్లు పాల్గొన్నారు.



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

## కాళేశ్వరంలో మౌని అమావాస్య పుణ్య స్నానాలు

అక్షర దర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో మౌని అమావాస్య సందర్భంగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. పుష్య మౌని అమావాస్య సందర్భంగా తెలంగాణలోని వివిధ సుదూర ప్రాంతాల నుంచి భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేశారు. త్రివేణి సంఘంలో పితృతర్పణాలు పిండ ప్రదానాలు శ్రాద్ధ కార్యక్రమాలు ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర, ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.



## విద్యార్థుల క్షేత్ర పర్యటన

అక్షరదర్బార్,భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు సహకార గ్రామీణ బ్యాంకు, జిన్నింగ్ మిల్లు,మహిళ స్వశక్తి పాల డైయిరి, కొత్తపల్లి గ్రామంలో ఉన్న విత్తనోత్పత్తి కేంద్రాన్ని కమలాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలల గురుకుల పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం సందర్శించారు. అనంతరం సొసైటీ బ్యాంకులో విద్యార్థులు ప్రాజెక్ట్ ద్వారా ముల్కనూర్ గ్రామీణ బ్యాంకు నేపథ్యాన్ని తిలకించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ తాడూరు రవీందర్ వైఎస్ ప్రిన్సిపాల్ మంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## పథకాల అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు**

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : దేశంలో, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా సమగ్ర అభివృద్ధికి ఐదు లక్షల కోట్ల నిధులు కేటాయించాలని, జిల్లాలో సింగరేణి బొగ్గు బావులు, విద్యుత్ కేంద్రాలు ఉన్నందున సత్వరమే రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో పాటు భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గుట్టల్లో ఇనుప ఖనిజం ఉందని, సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, పోలెం రాజేందర్ పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 27న పోలింగ్

- మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- ఫిబ్రవరి 3న నోటిఫికేషన్, మార్చి 3న ఫలితాలు
- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం



అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు సంబంధించిన కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 3న ఈసీ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. అదే నెల 27న పోలింగ్ నిర్వహించి.. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం, అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఈ రెండింటితో పాటు వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికలు జరుగుతాయి.

### మార్చి 29తో ముగియనున్న పదవీకాలం

మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతం జీవన్ రెడ్డి (కాంగ్రెస్) కొనసాగుతున్నారు. మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తంరెడ్డి, వరంగల్ – ఖమ్మం – నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సి రెడ్డి కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది.

# పెండింగ్ వేతనాలు అందించాలి..

**ఎంపీడీఓకు వినతిపత్రం అందజేసిన ఈజీఎస్ సిబ్బంది**

అక్షర దర్బార్ మల్హర్ : పెండింగ్ వేతనాలు ఇప్పించాలని బుధవారం మండల ఎంపిడిఓ శ్యాంసుందర్ కు మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు ప్రభుత్వం మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధిహామీ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఎపిఓ గిరి హరీష్,టెక్నీకల్ అసిస్టెంట్లు,పిల్డ్ అసిస్టెంట్లు,సిబ్బంది పాల్గొన్నారు.




ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న ఈజీఎస్ సిబ్బంది



- ఫేక్ డాక్యుమెంట్లతో మాయాజాలం
- కేటుగాళ్లకు ఉన్నతాధికారుల సహకారం
- సర్వే నంబర్ లేకుండా ఆర్డీవో ఆర్డర్..
- ఆక్రమించిన స్థలంలో దర్గాగా నిర్మాణాలు
- హసన్‌పర్తి మండలం చింతగట్టులో భూమాయ
- అక్షరదర్బార్ చేతికి చిట్టా..
- సర్వేనంబర్ 64\ఏలో అసలేం జరిగింది ?
- మరిన్ని వివరాలు రేపటి సంచికలో..

# అక్రమ రిజిస్ట్రేషన్లు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ భూములకు రక్షణ కరువైంది. అక్రమార్కుల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండాపోతోంది. అధికారుల సహకారం తోడవడంతో కేటుగాళ్లు చెలరేగిపోతున్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించడమేగాక బరితెగించి యజమానులను బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఓనర్లకు తెలియకుండానే సంతకాలు ఫోర్జరీ చేస్తూ విలువైన భూములను ఆక్రమించుకుంటున్నారు. ఇలాంటి ఘటనే హసన్‌పర్తి మండలం చింతగట్టులో వెలుగులోకి వచ్చింది. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రాంతంలో 269 గజాల విలువైన స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వైనం బయటపడింది. నకిలీ డ్యాక్యుమెంట్లు, ఫోర్జరీ సంతకాలతో పకడ్బందీగా కొల్లగొట్టగా, ఈ చీకటి వ్యవహారానికి రెవెన్యూశాఖలోని కొందరు కీలక అధికారులు, రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని ఉద్యోగులు సహకరించినట్లు సమాచారం. సమాచార హక్కు చట్టం ద్వారా పలు సంచలన విషయాలు నిగ్గుతేలాయి. తీగలాగితే డొంక కదిలిన చందంగా అక్రమార్కుల చిట్టా అక్షరదర్బార్ చేతికి చిక్కింది. సర్వేనంబర్ 64\ఏలో అసలేం జరిగింది ? 1994కు 2007కు ఉన్న లింక్ ఏంటి ? ఆక్రమించిన స్థలంలో దర్గాగా అక్రమ నిర్మాణాలు ఎలా వెలిశాయి ? ఈ దందాలో సూత్రదారులు, పాత్రదారులు ఎవరు ? ఆర్డీవో నుంచి సబ్ రిజిస్ట్రార్ వరకు ఆఫీసర్ల సహకారం ఎలా అందింది ?

**మరిన్ని వివరాలు రేపటి సంచికలో..**

# గుడుంబా రవాణదారులు అరెస్ట్



అక్షర దర్బార్,శాయంపేట : మద్యం రవాణా దారులను అరెస్టు చేసినట్లు శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు మండలంలోని కొప్పుల గ్రామంలో గుడుంబా రవాణా చేస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడులు జరిపి ఇద్దరు రవాణదారులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి నుండి 50 వేల విలువగల 100 లీటర్ల నాటు సారా, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరు నిందితులను తదుపరి చర్యల కోసం పరకాల ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## క్షేత్ర ప్రదర్శనతోనే విద్యార్థులకు
# విషయపరిజ్ఞానం

**బాలాజీ, అక్షర ది స్కూల్ ప్రిన్సిపాల్స్ జ్యోతి, భవాని**



అక్షర దర్బార్, నర్సంపేట : క్షేత్ర ప్రదర్శనతోనే విద్యార్థుల విషయ పరిజ్ఞానం పెంపొందిస్తుందని నర్సంపేట బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, అక్షర ది స్కూల్ ప్రిన్సిపాళ్లు జ్యోతి, భవానీ అన్నారు. బుధవారం విద్యార్థులతో కలిసి కులవృత్తుల అవగాహన కోసం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కుండల తయారీ ప్రక్రియను స్వతహాగా పరిశీలించి విషయాలను నేర్చుకున్నారు. అనంతరం పనిముట్ల తయారీ కొలిమిని పరిశీలించారు.

# దత్తక్షేత్రంలో ఎమ్మెల్యేల పూజలు

**- పాల్గొన్న ఎమ్మెల్సీ, కార్పొరేటర్లు**

అక్షరదర్బార్, ములుగురోడ్డు: హనుమకొండ ములుగు రోడ్డులోని శ్రీ గణపతి సచ్చిదానంద దత్తక్షేత్రాన్ని బుధవారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఇతర ప్రజాప్రతితులు దర్శించుకున్నారు. వీరిలో వరంగల్ పశ్చిమ, భూపాలపల్లి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కార్పొరేటర్లు ఉన్నారు. ఎంతో విశిష్టత కలిగిన దత్తక్షేత్రంలో శ్రీ గణపతి, శ్రీ మహా శివుడు, శ్రీ దత్తాత్రేయుడు, శ్రీ అనాగమహాలక్ష్మి, శ్రీ కార్యసిద్ధి హనుమాన్ లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఆలయ ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్క విజయ్, ఓరం సమ్మయ్య, పోలినేని లింగారావు, ఆలయ ట్రష్టి చైర్మన్ వామనరావు, శివ రామకృష్ణ ప్రసాద్, అర్జున్ రావు బెండల, ఏకంబరం, జూలూరి శ్రీనివాస్, యుగేందర్, విజేందర్, శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యేలు నాయిని, గండ్ర, ఎమ్మెల్సీ సారయ్య

# ఏసీబీ వలలో లంచగొండి ఆఫీసర్లు

- కామారెడ్డి జిల్లాలో ఎస్సై
- ఆదిలాబాద్ జిల్లాలో వెటర్నరీ వైద్యుడు
- రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన అధికారులు
- కలకలంరేపుతున్న వరుస దాడులు




లంచం తీసుకుంటూ పట్టుబడిన ప్రభుత్వ అధికారులు

అక్షరదర్బార్, వరంగల్: ఏసీబీ వలకు మరో రెండు అవినీతి చేపలు చిక్కాయి. రాష్ట్రంలో ప్రతి రోజు ఏదో ఓ చోట అవినీతి నిరోధక శాఖకు లంచగొండి ఆఫీసర్లు పట్టుబడుతూనే ఉన్నారు. ఈక్రమంలోనే ఈరోజు కామారెడ్డి జిల్లాలో ఎస్సై, ఆదిలాబాద్ జిల్లాలో ఓ వెటర్నరీ వైద్యుడు రెడ్‌హ్యాండేడ్‌గా పట్టుబడటం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. కామారెడ్డి జిల్లా లింగంపేట సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కాడు. ఓ కేసు విషయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హనుమాన్ జంక్షన్ వద్ద లంచం తీసుకుంటుండగా ఏసీబీ బృందానికి ఎస్సై సుధాకర్ దొరికిపోయాడు. ద్విచక్ర వాహనాలను క్రయ, విక్రయాలు నిర్వహించే వ్యక్తి నుంచి రూ.12,500 లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డాడు. గతేడాది డిసెంబర్ మొదటి వారంలో స్టేషన్ బెయిల్ విషయంలో లంచం తీసుకుంటూ ఎస్సై అరుణ్ కుమార్ చిక్కాడు. ఆయన స్థానంలో ఎస్సైగా విధులు చేపట్టిన సుధాకర్ 40 రోజుల వ్యవధిలోనే లంచం తీసుకుంటూ దొరకడంతో సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది.

## రూ. 15 వేలు లంచం తీసుకుంటూ..

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం వెటర్నరీ వైద్యుడు రమేష్ రాథోడ్ తన కార్యాలయంలో పనిచేసే సిబ్బంది పని కోసం లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. మండలంలోని షాంపూర్ సబ్ సెంటర్లో వెటర్నరీ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జుగునాక మాధవ్ ఇటీవల ఇతర ప్రాంతానికి బదిలీ అయ్యాడు. ఆయనకు సంబంధించిన రెండు నెలల వేతనం పెండింగ్లో ఉంది. ఈ వేతనం మంజూరు విషయమై వెటర్నరీ మాధవ్ అధికారి రాథోటి రమేష్‌ను సంప్రదించాడు. ఆయన రూ.30 వేలు డిమాండ్ చేయగా, 15వేలకు ఒప్పందం కుదిరింది. ఈరోజు మధ్యాహ్నాం షాంపూర్ సబ్ సెంటర్లో రూ.15000 లంచం తీసుకుంటుండగా ఏసీబీకి దొరికాడు.

# బీసీలంతా ఏకతాటిపైకి రావాలి

**టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్**



వాల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న సుందర్ రాజ్

అక్షరదర్బార్, భీమదేవరపల్లి: బీసీలంతా ఏకమైతేనే అధికారాన్ని సులభంగా చేపట్టవచ్చని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు ప్రజా గ్రంథాలయంలో బుధవారం బీసీల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ... ఫిబ్రవరి 2న హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు.అధికారాన్ని చలాయిస్తున్న ఉన్నత కులాలు బీసీలు సంఘటితం కాకుండా వారిని కులవృత్తులు చేసుకోమని, నామమాత్రపు తాయిలాలు ప్రకటిస్తూ అధికారానికి దూరం చేస్తూ వొచ్చాయ న్నారు.అందుకే వోట్లు మావే.. సీట్లు మావే.. అన్న నినాదంగా యుద్ధభేరి మోగించేందుకు వారు సిద్ధమయ్యమని తెలిపారు.బీసీ నిరుద్యోగులకు.భారీ బహిరంగ సభకు లక్షలాదిగా విచ్చేసి సభను విజయవంతం చేయాల్సిందిగా బీసీ నేతలను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వంగ రవీందర్ గౌడ్, డాక్టర్ ఏ తిరుపతి, శ్రీనివాస్, ప్రకాష్, పృథ్వి గౌడ్, రవి, పద్మ, రమేష్, సురేందర్, బిసి నేతలు పాల్గొన్నారు.

# శ్రీరామ సీడ్స్ మిరప రకాలతో మేలు

- యశిక రకం విత్తనాలతో అధిక దిగుబడి.
- క్షేత్ర ప్రదర్శన నిర్వహించిన రీజినల్ మేనేజర్ మాధవరెడ్డి




మాధవరెడ్డిని సన్మానిస్తున్న రైతులు

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం లోని వెల్లంపల్లి గ్రామంలో శ్రీ రామ సీడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో రైతులకు తమ కంపెనీ యశిక హైబ్రిడ్ మిరప రకాన్ని సాగు చేసిన రైతు కొత్తపల్లి కిషన్ వ్యవసాయ క్షేత్రం లో రైతు పదర్శన నిర్వహించారు. శ్రీ రామ సీడ్స్ కంపెనీ రిజనల్ మేనేజర్ మాధవరెడ్డి రైతులతో మాట్లాడుతూ శ్రీ రామ రకం విత్తనాలను ఎంపిక చేసుకొని పంటలు సాగు చేయడంతో అధిక దిగుబడి పొందవచ్చునని, కొత్తపల్లి కిషన్ శ్రీ రామ సీడ్స్ కంపెనీ యశిక మిరప రకం విత్తనాలను సాగు చేసారని తెలిపారు. శ్రీ రామ సీడ్స్ కంపెనీ ఎటువంటి వాతావరణ పరిస్థితుల నైనా తట్టుకుంటుందని. తెగుళ్ల బెడద ఉండదని, దీంతో రైతులకు పెట్టుబడి తక్కువ అవుతుందన్నారు. క్షేత్ర ప్రదర్శనలో సుమారు 500 మంది రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సేల్స్ ఆఫీసర్స్ చిరంజీవి, సంపత్, రామకృష్ణ, పవన్ రెడ్డి, మోహన్ జీ, డిస్ట్రిబ్యూటర్స్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

# టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శికి సన్మానం

అక్షర దర్బార్ మహబూబాబాద్ రూరల్ : టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డిని బుధవారం మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల జమాలపల్లి గ్రామస్తులు సన్మానించారు. శ్రీకాంత్ రెడ్డి సహకారంతో మంజూరైన జమాలపల్లి– రెడ్యాల డబుల్ రోడ్డు ద్వారా సుమారు నాలుగు గ్రామాల ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించినట్లయిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# పోలీస్ క్రీడల్లో మెరిసిన బంగారు తేజం

- 10 కిలోమీటర్లు 34 నిమిషాల్లో...
- రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడోత్సవాల్లో మానుకోట జిల్లాకు బంగారుపతకం



అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న లింగన్న కరీంనగర్ లో జరుగుతున్న మూడో తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో పది కిలోమీటర్ల పరుగుపందెంలో బంగారుపతకాన్ని గెలుచుకున్నారు. కేవలం 34 నిమిషాల్లోనే టార్గెట్ ను పూర్తి చేసి బంగారు పతకాన్ని సాధించారు. విజేతగా నిలిచిన ఏఆర్ కానిస్టేబుల్ లింగన్నను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.




# నాగూర్ల పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి ఇటీవల మృతి చెందగా బుధవారం రోజు వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఆయనతో పాటు అరె సంక్షేమ సంఘం నాయకులు జెండా రాజేష్, మారుడోజు రాంబాబు, కౌడకాని నరసింగరావు, హింగే భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన గ్రంథాలయం భవనం పరిశీలన

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న నూతన గ్రంధాలయ భవనాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంధాలయ కార్యదర్శి శ్రీలత, తహసిల్దార్ శ్రీనివాసులు, ఏఈ మహేందర్, గిర్దావర్ రామస్వామి, గ్రంధాలయ సిబ్బంది చంద్రమౌళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# లంచగొండి పోలీస్

- లంచావతారులుగా మారిన కొందరు అధికారులు
- విచ్చలవిడిగా వసూళ్లు.. ఇవ్వకపోతే బెదిరింపులు
- అధికారాన్ని అడ్డంపెట్టుకుని ఆగడాలు
- ఏసీబీకి పట్టుబడుతున్నా మారని తీరు
- ఈనెల 6న తొర్రూరు సీఐ జగదీష్..
- నిన్న సూర్యాపేట జిల్లాలో ఎస్సై, కానిస్టేబుల్ ట్రాప్
- తాజాగా పట్టుబడిన లింగంపేట ఎస్సై

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: అవినీతి అధికారులతో పోలీసుశాఖ పరువు మంటగలుస్తున్నది. కొందరు అక్ర మార్కుల కారణంగా డిపార్ట్‌మెంట్ మొత్తం ప్రజల్లో పలుచనవుతున్నది. తప్పుచేసిన వారిని దండించే పోలీసులే లంచాలకు మరిగి ఊచలు లెక్కపెడుతున్న ఘటనలు ఇటీవల తరచూ వెలుగుచూస్తున్నాయి. జనవరి 6న మానుకోట జిల్లా తొర్రూరు సీఐ జగదీశ్ బియ్యం వ్యాపారిని బెదిరించి లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన సంగతి తెలిసిందే. ఇది మరవక ముందే నిన్న సూర్యాపేట జిల్లా తిరుమలగిరి ఎస్సై సురేష్, కానిస్టేబుల్ నాగరాజు ఏసీబీ వలకు చిక్కారు. తాజాగా నేడు కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు పట్టుబడటం కలకలంరేపుతోంది. లంచం తీసుకుంటూ అదే పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై అరుణ్ కుమార్ గత డిసెంబర్‌లోనే ఏసీబీకి చిక్కడం గమనార్హం. మొత్తంగా ఈ ఒక్క నెలలోనే నలుగురు పోలీస్ అధికారులను ఏసీబీ వలపన్ని పట్టుకోవడంతో పోలీసుశాఖలో వేళ్లూనుకున్న అవినీతి పర్వం మరోమారు చర్చనీయాంశమైంది.

### నిన్న ఎస్సై, కానిస్టేబుల్..

రేషన్ బియ్యం కేసు నుంచి తప్పించడానికి రూ.3 లక్షలు డిమాండ్ చేసిన సూర్యాపేట జిల్లా తిరుమలగిరి ఎస్సై, కానిస్టేబుల్ నిన్న ఏసీబీ వలకు చిక్కారు. ఈనెల 12న తిరుమలగిరి పోలీసులు తనిఖీలు చేస్తుండగా పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న డీసీఎం పట్టుబడింది. డ్రైవర్‌ను విచారించగా సిద్దిపేట జిల్లా రాయపోలు మండలం వడ్డెపల్లికి చెందిన రైస్‌మిల్లు యజమాని చంద్రశేఖర్ పేరు చెప్పాడు. ఎస్సై సురేశ్, సదరు వ్యాపారిని స్టేషన్‌కు పిలిపించి, కేసు నుంచి తప్పించడానికి రూ.3 లక్షలు డిమాండ్ చేశారు. రూ.లక్ష ఇస్తానని చంద్రశేఖర్ ఒప్పందం చేసుకున్నాడు. ఈ నెల 25, 28 తేదీల్లో తిరుమలగిరిలోని ఓ ఖాతాలోకి ఎస్సై చెప్పినట్టుగా రూ.30వేలు, రూ.70వేలు చెంద్రశేఖర్ బదిలీ చేశాడు. అదే స్టేషన్‌లో పనిచేసే కానిస్టేబుల్ నాగరాజు ఫోన్‌పేకు రూ.30వేలు పంపాడు. అయితే మళ్లీ డబ్బు కావాలని ఎస్సై సురేశ్ డిమాండ్ చేయడంతో చంద్రశేఖర్ ఏసీబీని ఆశ్రయించాడు. రైస్ మిల్లు వ్యాపారి చంద్రశేఖర్ రూ.75వేల నగదును కానిస్టేబుల్ నాగరాజుకు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

### జనవరి 6న తొర్రూరు సీఐ జగదీష్

రేషన్ బియ్యం పట్టుబడిన కేసులో వ్యాపారిని మానుకోట జిల్లా తొర్రూరు సీఐ డబ్బులు డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులు దర్యాప్తు చేసి అతడిని అదుపులోకి తీసుకున్న ఘటన ఈనెల 6న జరిగింది. మహబూబాబాద్ జిల్లా దం తాలపల్లి మండలంలో 2024 అక్టోబర్ 2న రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి సీజ్ చేశారు. సీజ్ చేసిన లారీని విడిచి పెట్టేందుకు తొర్రూరు సీఐ జగదీశ్ బియ్యం వ్యాపారిని రూ.5 లక్షలు డిమాండ్ చేసినట్టు ఆరోపణలున్నాయి. వ్యాపారి రూ.2 లక్షలు 2024 అక్టోబర్ 3న అందజేయగా, మరో రూ. 3 లక్షల కోసం సీఐ డిమాండ్ చేయడంతో బియ్యం వ్యాపారి ఏసీబీని ఆశ్రయించగా, విచారించిన అధికారులు సీఐ జగదీశ్ అవినీతి ఆరోపణలు నిర్ధారించుకొని సీఐపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.

### తాజాగా లింగంపేట ఎస్సై..

కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం సబ్ ఇన్స్ పెక్టర్ సుధాకర్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కాడు. ఓ కేసు విషయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హనుమాన్ జంక్షన్ వద్ద లంచం తీసుకుంటుండగా ఏసీబీ బృందానికి ఎస్సై సుధాకర్ చిక్కాడు. ద్విచక్ర వాహనాలను క్రయ, విక్రయాలు నిర్వహించే వ్యక్తి నుంచి రూ.12,500 లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డాడు. గతేడాది డిసెంబర్ మొదటి వారంలో స్టేషన్ బెయిల్ విషయంలో లంచం తీసుకుంటూ ఎస్సై అరుణ్ కుమార్ చిక్కాడు. ఆయన స్థానంలో ఎస్సై విధులు చేపట్టిన సుధాకర్ 40 రోజుల వ్యవధిలోనే లంచం తీసుకుంటూ దొరకడంతో సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది.

## బిర్యానీ సెంటర్ మాటున ఉగ్రవాదం !

- నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ టెర్రరిస్టులతో లింకులు !
- శ్రీలంకకు వెళ్తుండగా చెన్నై ఎయిర్ పోర్టులో అరెస్ట్
- నిందితుడు జక్రియాను విచారిస్తున్న పోలీసులు
- వరంగల్‌లో కలకలరం

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్‌లో ఉగ్రవాదుల కదలికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు గుప్పుమన్నాయి. వరంగల్ జానిపీరీలకు చెందిన జక్రియాకు పాకిస్తాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. ఈమేరకు చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈనెల 25న శ్రీలంకకు వెళ్తుండగా.. జక్రియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, కొంతకాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జ వద్ద నిందితుడు జక్రియా బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. అతనికి కొన్నేళ్లుగా పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శ.

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం మరణించగా బుధవారం వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రిటైర్డ్(వి ఆర్ యస్) ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్. వారితోపాటు మాజీ కౌన్సిలర్లు, స్వేరో నాయకులు మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొగి పురుగు నివారణకు బాయర్ వాయేగో వాడాలి

అక్షర దర్బార్,శాయంపేట : మండలంలోని వసంతాపూర్ గ్రామ శివారులో నాలిక రాజు వ్యవసాయ క్షేత్రంలో మొగి పురుగు నివారణకు బాయర్ కంపెనీ వారి వాయోగో మందును బుధవారం పిచికారి చేశారు. ఈ మందు మొగి పురుగును సమర్ధవంతంగా నివారిస్తూ వరి పైరు పచ్చగా ఏపుగా పెరిగి ఆరోగ్యవంతమైన పిలకలతో ఉంటుందని కంపెనీ ప్రతినిధి సీసీఎం శివేష్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో రైతులు, కంపెనీ ప్రతినిధులు మండల కిరణ్, పిల్లెల శివసాయి, ఎంబడి పరమేష్ పాల్గొన్నారు.



### తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్

## విద్యా విభాగం జిల్లా అధ్యక్షుడిగా కొట్టె సతీష్



అక్షర దర్బార్, కాటారం: తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ విద్యా విభాగం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా కాటారం మండలం గారేపెల్లికి చెందిన కొట్టే సతీష్ నియామకమయ్యారు. ఈ మేరకు చైర్మన్ చీమ శ్రీనివాస్ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొట్టె సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలను ఇచ్చిన చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట కన్వీనర్ విశ్వనాథన్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షిడిగా తనపై ఇంకా బాధ్యత పెరిగిందని, రాబోయే రోజుల్లో భూపాలపల్లి జిల్లాలో విద్యా వ్యాప్తికి మరిన్ని సేవలు చేయడానికి తన వంతు కృషి చేస్తానని సతీష్ పేర్కొన్నారు.

## పరకాల తహసీల్దార్ కు రేషన్ డీలర్ల శుభాకాంక్షలు

అక్షర దర్బార్, పరకాల : పరకాల నూతన తహసీల్దార్ విజయలక్ష్మి ని బుధవారం మండల రేషన్ డీలర్ సంఘు అధ్యక్షులు చందుపట్ల రాజేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దుప్పటి సాంబశివుడు, భూపతి అశోక్, వీర్ల కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.





## కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

### హరిపిరాలలో ఘటన

అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని హరిపిరాల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడికి విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం దేహశుద్ధి చేశారు. అనంతరం గ్రామస్తులు, యూత్ సభ్యులు పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలసులు పాఠశాల వద్దకు చేరుకుని ఆందోళనకారులకు నచ్చజెప్పి శాంతింపజేశారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

## వాగ్వాదం..

- కానిస్టేబుల్ వర్సెస్ సెక్యూరిటీ గార్డ్
- మందలించిన డీటీవో లక్ష్మి

అక్షరదర్బార్, వరంగల్: రవాణా శాఖ వరంగల్ జిల్లా కార్యాలయంలో ఓ కానిస్టేబుల్ సెక్యూరిటీ గార్డు మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. ఇక్కడ ఏజెంట్లుగా పనిచేసిన కొందరు కొద్ది నెలల క్రితం సెక్యూరిటీ గార్డులుగా నియామకమైన విషయం తెలిసిందే. వీరిలో ఒకరు బుధవారం ఈ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో తన మనుషులను అడ్డుకుంటున్నావని డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ తో గొడవకు దిగినట్లు తెలిసింది. ఈ విషయం తన దృష్టికి రావడంతో రవాణా శాఖ జిల్లా అధికారి (డీటీవో) లక్ష్మి ఇందుకు కారణమైన సెక్యూరిటీ గార్డును మందలించినట్లు సమాచారం. రోజురోజుకు ఈ సెక్యూరిటీ గార్డ్ వ్యవహారం చర్చనీయం అవుతుంది.

## డాక్టర్ల నిర్లక్ష్యం.. వృద్ధురాలికి శాపం !

- కాలుకు ఫ్రాక్చర్ కావడంతో సర్జరీ..
- శస్త్ర చికిత్స తర్వాత పరిస్థితి విషమం
- కామెర్లు ముదిరి, కిడ్నీలు పాడైన వైనం
- ఆఖరి నిమిషంలో చేతులెత్తేసిన యాజమాన్యం
- పరకాల లలితా నర్సింగ్‌హోంలో ఘటన

అక్షరదర్బార్, పరకాల: ప్రైవేటు ఆస్పత్రుల దందాకు అడ్డు లేకుండాపోతోంది. ఆస్పత్రిలో చేరిన రోగి నుంచి ఎంత వీలైతే అంత దోచేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. చిన్నపాటి సమస్యతో వెళ్లినా అనేక పరీక్షలు చేసి రోగుల నుంచి అందినకాడికి పిండుకుంటున్నారు. పొరపాటున ఆరోగ్యం ఇబ్బందిగా ఉండి ఆస్పత్రిలో చేరాల్సి వస్తే... పరిస్థితి మరింత దారుణం. రూ.లక్షలు వసూలు చేస్తున్నారు. ఇటీవల ఈ తరహా ఉదంతాలు భారీగా వెలుగుచూస్తున్నాయి. రోజుల తరబడి వైద్యం చేయడం, రూ.లక్షలు వసూలు చేయడం, చివరి నిమిషంలో అత్యవసర వైద్యం పేరుతో మరో ఆస్పత్రికి తరలించేసి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. ఇలాంటి ఘటనే పరకాలలో తాజాగా వెలుగుచూసింది.

### అసలేం జరిగింది..

నడికుడ మండలం రాయపర్తికి చెందిన వృద్ధురాలు సుభద్ర అదే మండలం వరికోల్ గ్రామానికి చెందిన కూతురు ఇంటికి గత బుధవారం వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో ఇంటి వద్ద కింద పడిపోవడంతో కాలుకు గాయమైంది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పరకాల పట్టణంలోని లలితా నర్సింగ్‌హోంకు తరలించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆరోగ్యశ్రీ కింద అడ్మిట్ చేసుకున్నారు. బ్లడ్ తక్కువగా ఉందని చెప్పి రూ. 10 వేల తీసుకొని నాలుగు బాటిళ్లు ఎక్కించారు. సోమవారం వృద్ధురాలికి శస్త్ర చికిత్స చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. ఆపరేషన్ తర్వాత వృద్ధురాలి పరిస్థితి పూర్తిగా క్షీణించినట్లు కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. నిన్నటి వరకు బాగానే ఉన్నప్పటికీ ఆపరేషన్ తర్వాత పూర్తిగా అనారోగ్యం పాడైందని ఆరోపిస్తున్నారు. సర్జరీ తర్వాత కోలుకుంటుందని చెప్పిన వైద్యులే ఆ తర్వాత వృద్ధురాలికి కిడ్నీలు పూర్తిగా పాడయ్యాయయని, కామెర్లు ముదిరిపోయాయని, వెంటనే ప్రైవేట్ దవాఖానకు తరలించాలని సూచించడంతో తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే వృద్ధురాలు ఆరోగ్యం పాడైందని ఆరోపిస్తున్నారు.




# దందాలో పోటీ!

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కొందరు రైస్ మిల్లర్లు
- అక్రమంగా సంపాదించడమే లక్ష్యంగా ముందుకు
- సర్కార్ ఇచ్చిన ధాన్యాన్ని అమ్ముతూ పీడీఎస్ రైస్ రీసైక్లింగ్
- సహచరుల రైస్ మిల్లుల పేర సీఎంఆర్ కింద రీసైక్లింగ్ రైస్ డెలివరీ
- ముందస్తు అవగాహనతో సివిల్ సప్లై గోదాము వద్ద రీసైక్లింగ్ రైస్ పాస్
- అడ్డుకోవాల్సిన అధికారుల తీరుపై అనుమానాల వెల్లువ

అక్షరదర్బార్, భూపాలపల్లి : రైస్ మిల్లర్లు కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తమ దారి రహదారి అనే రీతిలో అక్రమాలతో సాధ్యమైనంత సంపాదించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం ప్రభుత్వం తమకు కేటాయిస్తున్న ధాన్యాన్ని మార్కెట్ లో అమ్మి సమకూరుతున్న డబ్బును వ్యాపారంలో పెట్టుబడిగా పెడుతుండటమే కాకుండా పీడీఎస్ రైస్ ను కొనుగోలు చేసి సహచరుల రైస్ మిల్లుల పేర సీఎంఆర్ డెలివరీ చేస్తున్నట్లు తెలిసింది. అంతేకాదు కొన్ని రైస్ మిల్లుల యజమానులు సర్కార్ తమకు ఇచ్చిన ధాన్యాన్ని విక్రయించి పీడీఎస్ రైస్ ను రీసైక్లింగ్ చేస్తూ సీఎంఆర్ కింద ప్రభుత్వానికి డెలివరీ చేయడంలో పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ముందస్తు అవగాహనతో సివిల్ సప్లై గోదాము వద్ద రీసైక్లింగ్ రైస్ సీఎంఆర్ కింద పాస్ అవుతున్నట్లు సమాచారం. అయితే ఈ అక్రమాలను అడ్డుకోవాల్సిన ప్రభుత్వ అధికారుల తీరు ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశమైంది.

### - పీడీఎస్ రైస్ రీసైక్లింగ్

పీడీఎస్ రైస్ బిజినెస్ ఎక్కువగా జరుగుతున్న జిల్లాల్లో జయశంకర్ భూపాలపల్లి ఒకటి. ఈ జిల్లా నుంచి వ్యాపారులు పెద్ద మొత్తంలో పీడీఎస్ రైస్ ను సేకరించి రైస్ మిల్లర్లు, రేషన్ బియ్యం మాఫియాకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు కొందరు అందుబాటులో దొరుకుతున్న పీడీఎస్ రైస్ ను కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేశాక సీఎంఆర్ కింద ప్రభుత్వ ధాన్యం స్థానంలో పౌరసరఫరాల సంస్థకు డెలివరీ చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా సర్కార్ తమకు ఏటా ప్రతి సీజన్ లో కేటాయిస్తున్న ధాన్యాన్ని మార్కెట్ లో అమ్మి సొమ్ము చేసుకుంటున్న జిల్లాలోని కొన్ని రైసుమిల్లుల యజమానులు పీడీఎస్ రైస్ ను కొని రీసైకిలింగ్ ద్వారా పౌరసరఫరాల సంస్థకు సీఎంఆర్ కింద డెలివరీ చేయడమే టార్గెట్ గా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా 20 రోజుల క్రితం టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి జరిగిన రేగొండ మండలం బాగిర్థిపేట గ్రామంలోని దుర్గాభవాని రైస్ మిల్ యజమాని తనకు ప్రభుత్వం ఇచ్చిన గత సంవత్సరం ఖరీఫ్ ధాన్యాన్ని అమ్మి రైస్ మిల్లు నిర్మాణం చేపట్టి పీడీఎస్ రైస్ ను తన రైస్ తన మిల్లులో రీసైకిలింగ్ చేసినట్లు తెలిసింది. ఈ మిల్లులో రీసైక్లింగ్ చేసిన పీడీఎస్ రైస్ ను ఇతర రైస్ మిల్లుల పేర సీఎంఆర్ కింద డెలివరీ చేసినట్లు సమాచారం. ప్రభుత్వానికి తాను సీఎంఆర్ బకాయి ఉన్నందున అక్రమ సంపాదన కోసం ఆయన ఇలా తక్కువ ధరకు లభించే పీడీఎస్ రైస్ రీసైకిలింగ్ చేసి లాభాలు గడించినట్లు తెలిసింది. ఇటీవల టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి జరిగిన రేగొండ మండల కేంద్రంలోని శ్రీనివాస రైస్ మిల్లు ఓనర్ కూడా ఇదే పని చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ మిల్లు యజమాని కూడా ప్రభుత్వం తనకు కేటాయించిన గత సంవత్సరం ఖరీఫ్ ధాన్యాన్ని అమ్మి సమకూరిన డబ్బుతో ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం.

### - అనుమానాల వెల్లువ

రీసైక్లింగ్ జరుగుతున్న పీడీఎస్ రైస్ ను మిల్లర్లు కొందరు సీఎంఆర్ కింద డెలివరీ చేస్తుండగా సివిల్ సప్లై గోదాము వద్ద పాస్ అవుతుండటం చర్చనీయమైంది. దీనికి తోడు ప్రభుత్వం కేటాయించిన గత సంవత్సరం ఖరీఫ్ ధాన్యం నిల్వలు లేవని తేలినప్పటికీ సీఎంఆర్ బకాయి ఉన్న బాగిర్థిపేట, రేగొండ తదితర రైస్ మిల్లర్లపై అధికారులు చర్యలు తీసుకోపోతుండటంపైనా అనుమానాలు వెలువెత్తుతున్నాయి. అలాగే బాగిర్తిపేట రైస్ మిల్లులో పీడీఎస్ రైస్ తో ఇటీవల పట్టుబడిన లారీ పీడీఎస్ రైస్ తో ఎక్కడికి వెళ్ళనుంది, ఈ లారీ వెంట ఉన్న వారెవరు అనే విషయాలు విచారణలో పక్కన పడటం చర్చనీయాంశమైంది. రేపటి సంచికలో మరిన్ని వివరాలు.

## మహాముత్తారం మండలంలో

# పుట్ట మధు విస్తృత పర్యటన

- మృతుల కుటుంబాలకు పరామర్శ
- పలు సమస్యలపై ప్రజలతో మమేకం

అక్షర దర్బార్, కాటారం :మహాముత్తారం మండలంలో ఇటీవల పలు కారణాలతో  మృతి చెందిన మృతుల కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. మహాముత్తారం మండలం కనుకునూర్ గ్రామంలో పులిసే మమత, అమలి మౌనిక, రెడ్డిపల్లి గ్రామంలో అజ్మీర హిమ్ము నాయక్, అజ్మీరా రాంజీ నాయక్, జరుపుల రాజేందర్ లు ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించిన ఆయన ఆ కుటుంబాలను పరామర్శించి దిగులు చెందొద్దని అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.కాగా పోరాడి సాధించుకున్న తెలంగాణాలో తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు కుటుంబాల కోసం ప్రవేశపెట్టిన రైతు భీమా పథకం ద్వారా తమ కుటుంబానికి రూ.5లక్షల అందాయని రెడ్డిపల్లికి చెందిన అజ్మీరా హిమ్మా నాయక్ కుటుంబసభ్యులు మాజీ ఎమ్మెల్యేకు తెలుపుతూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజలతో మమేకం అయ్యారు.

### బిడ్డా ఏం చేస్తున్నారు...

నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సరదాగా కాసేపు చిన్నారులతో ముచ్చటించారు.మహాముత్తారం మండలంలో పర్యటనచేపట్టిన ఆయన మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్ర నిర్వాహకులతో మాట్లాడిన ఆయన సమీపంలోనే బొమ్మరిల్లు ఆటలు ఆడుతున్న చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. బిడ్డా ఏం చేస్తున్నారని అడిగితే అన్నంకూరలు వండుతున్నామని చెప్పడంతో వాటిని చూపించాలని కోరారు. దీంతో చిన్నారులు సరదాగా  వండిన వంటకాలను ఆయనకు చూపించారు. ఏం చదువుతున్నారని, ఏ స్కూల్ అంటూ పలకరించి ఆ చిన్నారులతో ఫోటో దిగడంతో చిన్నారులు ఆనందంలో తేలిపోయారు.మాజీఎమ్మెల్యే వెంట నాయకులు జక్కు రాకేష్, మందల రాజిరెడ్డి, వెలమరెడ్డి అనిల్ రెడ్డి, బోడ బాలాజీ, ముదురుకోళ్ల రవి, లక్కిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, అజ్మీర ధరంసింగ్, మూడెత్తుల రవి, పంగ సంపత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

